VICTORY

విక్టరీ

బమ్మెర పోతనామాత్య కృత

# శ్రీ మదాంధ్ర మహాభాగవతం

( ప్రథమ, ద్వితీయ, తృతీయ, చతుర్థ, పంచమ, షష్ఠ, సప్తమ స్కంధములు )



## ప్రథమ సంపుటం

ప్రతి పద్య భావార్థ వివరణ సహితము

VICTORY

విక్టరీ

బమ్మెర పోతనామాత్య కృత

# శ్రీమదాంధ్ర మహాభాగవతం

(ప్రతిపద్య భావార్థ వివరణ సహితము)

**(ప్రథమ, ద్వితీయ, తృతీయ, చతుర్థ, పంచమ, షష్ఠ, సప్తమ స్కంధములు)**

**ప్రథమ సంపుటము**

సంపాదకుడు

**ఆవంచ సత్యనారాయణ**

■ సహకారం ■

**ఇమ్మడిశెట్టి అక్కేశ్వరరావు ఛారిటబుల్ ట్రస్ట్**

డోర్ నెం. 11-16-32ఎ, సింగరాజువారి వీధి, కొత్తపేట,

**విజయవాడ - 520001. ఫోన్ : 2565038.**

# శ్రీ మదాంధ్ర మహాభాగవతము

మొదటి సంపుటము

(ప్రథమ, ద్వితీయ, తృతీయ, చతుర్థ, పంచమ, షష్ఠ, సప్తమ స్కంధములు)

© Immadisetty Akkeswara Rao Charitable Trust.

ప్రథమ ముద్రణ : 2008

**వెల రు. 1000/-**

(రెండు సంపుటములు కలిపి)

Printed at :
**Kumar Web Offset Printers**
Kabela Donka Road, Gollapudi.

**సోల్ డిస్ట్రిబ్యూటర్స్**

**శ్రీ వెంకటేశ్వర బుక్ డిపో**
సింగరాజువారి వీధి, కొత్తపేట,
**విజయవాడ - 520 001.**
ఫోన్ : (0866) 6663733, 2565038.

**శ్రీ వెంకటేశ్వర బుక్ డిపో**
ప్లాట్ నెం. 3, 103, 2-4-1085,
సాయిలక్ష్మీ నికేతన్, రామకృష్ణా హాస్పటల్
ఎదురు వీధి, కాచిగూడ కుమార్ థియేటర్ దగ్గర,
నింబోలి అడ్డ, హైదరాబాద్ - **500 027.**
ఫోన్ : (040) 65528228, 24653879,
(Fax) 24745257, సెల్ : 9346771314.

Publishers : **VICTORY PUBLISHERS** # 11-16-32 (A), Singarajuvari Veedhi Kothapeta, **VIJAYAWADA - 1** Ph. 6663733.

We have made many efforts to present this book without errors. But some errors might have crept in. We do not take any legal responsibility for such errors and omissions. If you bring them to our notice we shall correct them in our next edition. All disputes are subject to Vijayawada Jurisdiction only.

# వినతి



Lion. ఇమ్మడిశెట్టి రామకుమార్ PMJF

భారతీయ ధార్మిక విషయాలన్నీ వేదాలు, పురాణాలు, ఇతిహాసాలు మొదలైన వానిలో సంపూర్ణంగా ప్రతిఫలిస్తున్నాయి. భారతీయ ధర్మమే మానవ ధర్మము లేక సనాతన ధర్మము అని పిలువబడుతున్నది. ఈ ధర్మము వైదిక జీవన విధానం మీద ఆధారపడి ఉన్నది. కానీ ఈ సనాతన ధర్మాన్ని ఈనాడు మనం హిందూ ధర్మం అంటున్నాం. ఇతర దేశీయులు కొందరు 'స' బదులు 'హ' ఉచ్చరిస్తారు కాబట్టి సింధూప్రాంతంలో తొలుత ఉన్న ఆర్యులు అవలంబించిన వైదిక జీవన విధానం 'సింధూ' ధర్మం బదులు 'హిందూ' ధర్మం అయింది. దానిని ఆదరించే వారు, ఆచరించేవారు హిందువులు అయినారు. ఇతర ధర్మాల వారికి వారివారివి మతాలు. 'మతము' అంటే ఒక పాక్షిక వాదము అని మాత్రమే అర్థం. వారికి వారిది మతమే కావచ్చు. ఎందుకంటే వారి మతాలు ఒక నిశ్చితమైన నమ్మకంమీద ఆధారపడి ఏర్పడిన సంస్థాగత విధానాలు. కానీ హిందువులు అవలంబించేది అలాంటి మతం కాదు. ఇది కరుడుగట్టిన కొన్ని నిశ్చితమైన నమ్మకాల ఆధారంగా ఏర్పడినది కాదు. ఇది ధర్మం - అంటే ఆచరించ వలసిన లేక జీవన విధానం. అలాగే ఇది ఒక గ్రంథం ఆధారంగానో లేక ఒక మనుష్యుడు ప్రబోధించిన బోధనలమీదనో ఆధారపడినది కాదు. ఇది శాశ్వత విలువల ప్రాతిపదికన ఏర్పడిన ఆధ్యాత్మిక, అపౌరుషేయ (మనిషి అయినవాడు ఎవనిచేతనో కాదు) జ్ఞానంవల్ల ఏర్పడిన అవిచ్ఛిన్న పరంపరచేత ఏర్పడిన వ్యవస్థ. ఈ రకమైన ఆలోచనా విధానం ఎప్పుడూ క్రొత్త ఆవిష్కారాలను సహజంగానే స్వీకరించి వ్యష్టిగతమైన మనస్సును సమష్టి వైపుగా ప్రయాణించేటట్లు చేస్తుంది. తనకు నచ్చిన దారిని అనుసరించే వెసులుబాటును కల్పిస్తుంది. అదే హిందూ ధర్మపు ప్రత్యేకత.

శబ్దము లేక 'శ్రుతి' లేక అనుశ్రుత పూర్వకంగా వచ్చే శాస్త్రం లేక సంస్కృతియొక్క ప్రభావ జన్యమైన వాక్కు కాలాన్ని బట్టి పూర్తిగా మారదు. ఈ శబ్దమే పురాణం. పురాణం అంటే ప్రాచీనమైనది అని అర్థం. ప్రజాపతి బ్రహ్మకు వేదంకంటే ముందే స్మరణకు వచ్చిన శబ్దములే అనాదిగా వచ్చిన అపౌరుషేయ పురాణాలు. వీనినే వ్యాసుడు 18 భాగాలుగా విభజన

చేసి వానికి పౌరుషేయ రూపాన్ని ఇచ్చాడు. భారతీయ జీవన విధానము, భక్తి మార్గం లేక కర్మ యోగం మొదలైనవాని చక్కని సమన్వయం అష్టాదశ పురాణాలలోనే లభిస్తుంది.

అష్టాదశ పురాణాలలో భాగవతానికి విశిష్టమైన స్థానం ఉన్నది. నిగమకల్పతరుగళితమైన ఫలము భాగవతము. భాగవతము వైకుంఠ గతమైనది కాగా నారదుడు తీసికొని వచ్చి వ్యాసునికి ఇచ్చాడు. వ్యాసుడు దానిని శుకముఖ నిహితం చేయగా అది అమృత సమ్మిళితమై శుకముఖము నుండి భూమిపై రాలింది. ఆ రసాన్ని ఆరగించిన వారికి పరమానందానుభవము తథ్యము. అలాంటి భాగవత మహిమ ఇంతింత అని చెప్పటానికి వీలుకాదు. అందుకే

**నిగమములు వేయు జదివిన**
**సుగమంబులు గావు ముక్తి సుభగత్వంబుల్**
**సుగమంబు భాగవతమను,**
**నిగమంబు పఠింప ముక్తి నివసము బుధా!**

అనిన వాక్యము సంస్కృత భాగవతమునకే కాదు బమ్మెర పోతనామాత్యకృత తెలుగు భాగవతముయెడ కూడా ప్రత్యక్షర సత్యము.

కీర్తిశేషులైన మా అన్నగారు శ్రీ ఇమ్మడిశెట్టి అక్కేశ్వరరావుగారి పేరు మీదగల ధర్మ సంస్థ అక్కేశ్వరరావు ఛారిటబుల్ ట్రస్టు ద్వారా బమ్మెర పోతన తెలుగులో పద్య రూపంగా రచించి, తద్వారా తెలుగు భాషను సుసంపన్నం చేసిన శ్రీ భాగవతాన్ని (రెండు పుటలు) తాత్పర్యంతోను, వివరణతోను కూడిన ఆంధ్రభాగవతాన్ని రెండు సంపుటాలుగా వెలువరించడం నాకు చాలా సంతోషంగా ఉంది. భక్తి ద్వారా ముక్తికి దారి చూపించే ఈ భాగవతాన్ని ప్రచురించడం ద్వారా వారి ఆత్మకు సద్గతులను కల్పించాలని ఆ పరమేశ్వరుని ప్రార్థిస్తున్నాను.

తెలుగువారి ప్రతి ఇంటిని ఈ భాగవతము అలంకరించాలని మా ఆకాంక్ష. అది నెరవేర గలదని భావిస్తూ .....

ఇట్లు

I. Rama Kumar

**(ఇమ్మడిశెట్టి రామకుమార్)**

మేనేజింగ్ ట్రస్టీ

**ఇమ్మడిశెట్టి అక్కేశ్వరరావు ఛారిటబుల్ ట్రస్ట్**

**విజయవాడ**

విజయవాడ - 1
తేదీ. 28.10.2008.

# విషయసూచిక

పేజీ సంఖ్య

## ప్రథమ స్కంధము 1 - 133


| | | |
|---|---|---|
| ✤ కృతిపతి నిర్ణయము | ....... | 4 |
| ✤ గ్రంథకర్తృ వంశ వర్ణనము | ....... | 7 |
| ✤ షష్ఠ్యంతములు | ....... | 8 |
| ✤ కథా ప్రారంభము | ....... | 9 |
| ✤ శౌనకాది ఋషుల ప్రశ్న | ....... | 12 |
| ✤ సూతుండు నారాయణ కథా ప్రశంస సేయుట | ....... | 16 |
| ✤ భగవంతుని యేకవింశత్యవతారములు | ....... | 20 |
| ✤ వ్యాసుండు వ్యాకులచిత్తుండై చింతించుట | ....... | 27 |
| ✤ వ్యాసునికడకు నారదుఁడు వచ్చుట | ....... | 29 |
| ✤ నారదుని పూర్వ జన్మ వృత్తాంతము | ....... | 33 |
| ✤ కుంతీదేవి శ్రీకృష్ణుని స్తుతించుట | ....... | 51 |
| ✤ ధర్మజుఁడు శ్రీకృష్ణసహితుండై భీష్ముని కడకేగుట | ....... | 56 |
| ✤ భీష్ముడు శ్రీకృష్ణుని స్తుతించుట | ....... | 60 |
| ✤ శ్రీకృష్ణుడు ద్వారకా నగరంబున కేగుట | ....... | 63 |
| ✤ శ్రీకృష్ణుడు ద్వారకా నగరంబు ప్రవేశించుట | ....... | 67 |
| ✤ శ్రీకృష్ణుఁడంతఃపుర కాంతలం జూడఁబోవుట | ....... | 72 |
| ✤ ఉత్తరకుఁబరీక్షిత్తు జన్మించుట | ....... | 75 |
| ✤ గాంధారీ ధృతరాష్ట్రులు దేహత్యాగము సేసికొనుట | ....... | 83 |
| ✤ ధర్మరాజు దుర్నిమిత్తంబులం గని చింతించుట | ....... | 89 |
| ✤ అర్జునుండు ద్వారక నుండి వచ్చి కృష్ణ నిర్యాణంబుఁ దెల్పుట | ....... | 92 |
| ✤ పరీక్షిన్మహారాజు భూధర్మ దేవతల సంవాదం బాలించుట | ....... | 103 |
| ✤ పరీక్షిన్మహారాజు గలిని నిగ్రహించి ధర్మ పరిపాలనము సేయుట | ....... | 112 |
| ✤ పరీక్షితుఁడు వేఁటాడి శమీకునిపై మృతసర్పము నెత్తివైచుట | ....... | 118 |

✤ శమీకపుత్త్రుండగు శృంగి పరీక్షితుని శపించుట ....... 120
✤ పరీక్షితుఁడు విప్రశాపం బెఱింగి ప్రాయోపవిష్టుండగుట ....... 124

## ద్వితీయ స్కంధము 134 - 214

✤ శుకుఁడు పరీక్షిత్తునకు ముక్తి మార్గంబుఁ దెల్పుట ....... 134
✤ శుకుఁడు పరీక్షిత్తునకు భక్తి మార్గంబె ముఖ్యంబని తెలుపుట ....... 147
✤ నారదుండు బ్రహ్మను బ్రపంచ ప్రకారంబు నడుగుట ....... 155
✤ శ్రీమన్నారాయణుని లీలావతారంబుల యభివర్ణనము ....... 168
✤ పరీక్షితుఁడు శుకునిఁ బ్రపంచోద్భవాదికంబు నడుగుట ....... 190
✤ నారాయణుండు బ్రహ్మ తపంబునకు మెచ్చి వరంబు లిచ్చుట ....... 194

## తృతీయ స్కంధము 215 - 479

✤ విదురుండు తీర్థయాత్ర సేయుట ....... 215
✤ విదురుండుద్ధవుంగని కృష్ణాదుల వృత్తాంతం బడుగుట ....... 223
✤ విదుర మైత్రేయ సంవాదము ....... 253
✤ స్వాయంభువ మనువు ప్రజావృద్ధి సేయుట ....... 316
✤ శ్రీ యజ్ఞ వరాహావతార వర్ణనము ....... 319
✤ శ్రీ యజ్ఞ వరాహమూర్తిని బ్రహ్మాదులు స్తుతియించుట ....... 323
✤ సనకాదులు నారాయణుని స్తుతించుట ....... 350
✤ హిరణ్యాక్షుఁడు యజ్ఞవరాహంబగు హరి నెదిరించి పోరుట ....... 366
✤ చతుర్ముఖుం డొనర్చు యక్షాది దేవతాగణ సృష్టి దెలుపుట ....... 382
✤ కర్దముఁడు భగవదనుజ్ఞ వడసి దేవహూతిని బెండ్లి యాడుట ....... 390
✤ కర్దమ ప్రజాపతి యోగప్రభావంబుచే విమానంబు గల్పించి భార్యతోఁగూడి విహరించుట ......... 403
✤ దేవహూతి గర్భంబున విష్ణుండు గపిలాచార్యుండుగా నుదయించుట ....... 412
✤ దేవహూతి పుత్త్రుడైన కపిలాచార్యునివలన తత్త్వజ్ఞానంబు వడయుట ....... 419
✤ కపిలుండు దేవహూతికి భక్తి యోగమును తెలియఁజేయుట ....... 447
✤ కపిలుండు దేవహూతికిఁ బిండోత్పత్తి క్రమంబుఁ దెలుపుట ....... 458
✤ గర్భస్థుండగు జీవుండు భగవంతుని స్తుతించుట ....... 459

## చతుర్థ స్కంధము 480 - 711

✤ మైత్రేయుండు విదురునకు స్వాయంభువ మను పుత్రికల వంశవిస్తారంబు దెలుపుట ...... 480
✤ కర్దమ ప్రజాపతి సంతతి ....... 482

✤ దక్షప్రజాపతి సంతతి ....... 487
✤ ఈశ్వరునకు దక్షప్రజాపతికిని విరోధము సంభవించుట ....... 489
✤ దక్షప్రజాపతి యజ్ఞము చేయునపుడు దాక్షాయణి యచటికిఁబోవుట ....... 494
✤ శివుఁడు వీరభద్రుచే దక్షయజ్ఞంబు ధ్వంసంబు సేయించుట ....... 506
✤ దేవతలు వీరభద్రాదులచేఁ బరాజితులై బ్రహ్మతో విన్నవించుట ....... 510
✤ బ్రహ్మాదులు దక్షిణామూర్తి రూపుండగు ఈశ్వరుని స్తుతించుట ....... 514
✤ ఈశ్వరుండు బ్రహ్మాదులచేఁ బ్రార్థితుండై దక్షాదుల ననుగ్రహించుట ....... 518
✤ దక్షాదులు విష్ణువును స్తుతించుట ....... 522
✤ ధ్రువోపాఖ్యానము ....... 532
✤ ధ్రువుడు నారదోపదేశంబు వడసి తపంబు సేయుట ....... 535
✤ ధ్రువుండు మరల తన పురంబునకు వచ్చుట ....... 552
✤ ధ్రువుండు కుబేరానుచరులైన గుహ్యకులతో యుద్ధము సేయుట ....... 557
✤ అంగపుత్రుండగు వేనుని చరిత్ర ....... 574
✤ పృథు చక్రవర్తి గోరూపిణి యగు భూమివలన నోషధులఁ బిదుకుట ....... 591
✤ పృథుచక్రవర్తి యశ్వమేధంబు సేయునెడ నింద్రుండశ్వము నపహరించుట ....... 601
✤ నారాయణుండు ప్రసన్నుండై పృథు చక్రవర్తి ననుగ్రహించుట ....... 607
✤ పృథుచక్రవర్తి సభాసదులకు సద్ధర్మముల నుపదేశించి బ్రాహ్మణ ప్రశంస సేయుట ....... 614
✤ పృథు చక్రవర్తి యొద్దకు సనకాదులరుగుదెంచుట ....... 623
✤ పృథు చక్రవర్తి జ్ఞాన వైరాగ్యవంతుండై ముక్తి నొందుట ....... 632
✤ రుద్రుండు ప్రచేతసులకు యోగాదేశమను స్తోత్రముం దెల్పుట ....... 644
✤ నారదుండు ప్రాచీనబర్హికి జ్ఞానమార్గమును దెలియఁజేయుట ....... 655
✤ పురంజనోపాఖ్యానము ....... 656

## పంచమ స్కంధము 712 - 828

✤ ప్రియవ్రతుని చరిత్రము ....... 712
✤ భగవంతుండగు నారాయణుండు ఋషభావతార మెత్తుట ....... 723
✤ వృషల రాజభృతులు కాళి బలికి భరతునిఁ గొంపోవుట ....... 754
✤ భరతుండు రహూగణుని మాటలకుఁ బ్రత్యుత్తరంబు లిచ్చుట ....... 758
✤ శుకయోగి యుపదేశమునఁ దెల్పు భూగోళ నిర్ణయము ....... 777
✤ భగణ విషయము ....... 799
✤ శుకయోగి పరీక్షిత్తునకుఁ దెలిపెడి నరకలోక వర్ణనము ....... 819

## షష్ఠమ స్కంధము 829 - 978


- షష్ఠ్యంతములు ....... 835
- కథా ప్రారంభము ....... 836
- అజామిళోపాఖ్యానము ....... 841
- విష్ణుదూత యమదూతల సంవాదము ....... 844
- దక్షుఁడు కావించిన హంసగుహ్యంబను స్తవరాజము ....... 876
- నారదుండు శబళాశ్వులకు నివృత్తి మార్గంబు నుపదేశించుట ....... 888
- దక్షుండు నారదుని శపియించి ప్రజాసర్గం బొనరించుట ....... 890
- దేవాసుర యుద్ధ ప్రారంభము ....... 898
- వృత్రాసుర వృత్తాంతము ....... 912
- చిత్రకేతూపాఖ్యానము ....... 947
- చిత్రకేతుండు తపం బాచరించి భగవత్ప్రసాదంబు నొందుట ....... 955
- చిత్రకేతుం డీశ్వరధిక్కారంబున గౌరిచే శాప మొందుట ....... 961
- సవితృ వంశ ప్రవచనాది కథ ....... 967


## సప్తమ స్కంధము 979 - 1112


- నారాయణుని వైషమ్యాభావమును దెలుపుట ....... 979
- శ్రీహరి ద్వారపాలకులకు సనకాదుల వలన శాపంబు గల్గుట ....... 984
- బాలవేషము దాల్చిన యముండు దెలిపెడు సుయజ్ఞోపాఖ్యానము ....... 990
- బ్రహ్మదేవుండు హిరణ్యకశిపునకు వరంబు లిచ్చుట ....... 999
- ప్రహ్లాద చరిత్రము ....... 1009
- హిరణ్యకశిపుండు ప్రహ్లాదుని వివిధోపాయంబుల హింసించుట ....... 1024
- శ్రీహరి నరసింహ రూపంబున స్తంభంబునం దావిర్భవించుట ....... 1050
- నృసింహమూర్తి హిరణ్యకశిపుతోఁ బోరి వధించుట ....... 1054
- బ్రహ్మాది దేవతలు శ్రీనృసింహదేవుని వేర్వేఱ స్తుతించుట ....... 1059
- ప్రహ్లాదుఁడు నరసింహమూర్తిని స్తుతించుట ....... 1066
- త్రిపురాసుర సంహారము ....... 1080
- నారదుండు ధర్మరాజునకు వర్ణాశ్రమ ధర్మంబులు తెలుపుట ....... 1084
- ప్రహ్లాదాజగర సంవాదము ....... 1093
- నారదుని పూర్వజన్మ వృత్తాంతము ....... 1109


★ ★ ★ ★ ★ ★

# ప్రాంజలి

## సంస్కృభాగవతము - కొన్ని విశేషాలు

శ్రీమత్‌భాగవతము సంస్కృత సాహిత్యములో వెలసిన అమూల్య రత్నము. దీనిని భక్తిశాస్త్ర సర్వస్వము అని చెప్పవచ్చును. భాగవతము తనను తాను స్వయంగా నిగమ కల్పతరువుగా చెప్పుకొన్నది. ఆ నిగమ కల్పతరువు కాచిన అమృతమయ ఫలమే భాగవతము. వేదాంత వేద్యులైన పండితులు మొత్తము హైందవ తత్త్వమునకు మూలములుగా బ్రహ్మసూత్రాలు, భగవద్గీత, ఉపనిషత్తులను కలిపి ప్రస్థాన త్రయముగా పేర్కొంటారు. హైందవ ధర్మమును మూడు విధములుగా ప్రవచించిన ఆచార్యులు ముగ్గురు. వారు ఆచార్య శంకర, రామానుజ, మధ్వాచార్యులు. ప్రస్థానత్రయముతో సమానమైన స్థానాన్ని భాగవతానికి కల్పించారు. వల్లభ సంప్రదాయ ప్రవక్తకుడు వల్లభాచార్యులు భాగవతాన్ని వ్యాసమహర్షులవారి సమాధి భాష అని పేర్కొని దాని విశిష్టతను తెలిపాడు. దీని అర్థం వైష్ణవంలోని ఉపశాఖలైన వల్లభ సంప్రదాయము, చైతన్య సంప్రదాయములపై కూడా భాగవతంలో ప్రతిపాదింపబడిన తత్త్వాల విశిష్ట ప్రభావం ఉన్నదని అర్థం. వల్లభుడు, చైతన్యుడు ఇద్దరూ భాగవతంలోని విష్ణుభక్తి తత్త్వాలను తమ తమ సంప్రదాయాలకు అనుగుణంగా నిరూపణ చేశారు. ఆ విషయాలను నిరూపించే గ్రంథాలను రచించారు. ఈ గ్రంథాలలో ఆనందతీర్థకృత 'భాగవత తాత్పర్య నిర్ణయము'లోను జీవగోస్వామివారి 'షట్సందర్భం' లోను వ్యాపకత, విశదతలను చాలా ప్రభావవంతంగా వివరించారు. ఈ వివిధ సంప్రదాయాల మౌలికమైన ఆధ్యాత్మిక భావనల ఆధారంపైననే ఈ అష్టాదశ సహస్ర శ్లోకాత్మకమైన భాగవతము యొక్క ఆకారము, నిర్మాణము అయినదిగా వ్యాఖ్యాతలు అందరూ భావిస్తున్నారు.

## భాగవతం ఏమి తెలుపుతున్నది ?

శ్రీమద్భాగవతం స్పష్టంగా అద్వైతతత్త్వమునే ప్రతిపాదిస్తున్నది. తనను గురించి ఈశ్వరుడు బ్రహ్మకు ఉపదేశమిస్తూ

**అహమే వాసమేవాగ్రే నాన్యద్ యత్ సదసత్పరమ్**
**పశ్చాదహం యదే తచ్చ యో ఽవశి ష్యేత సోఽస్మ్యహం** *(భాగ. 2-9-32)*

సత్ అంటే కార్యాత్మకమైన ఎట్టి స్థూల భావము లేదు. అసత్ – అనగా కారణాత్మక సూక్ష్మభావము లేదు. ఇంతవరకు అనగా ఈ కారణభూతమైన ప్రధానము కూడా అంతర్ముఖీనమై నాలో లీనమై ఉండెను.

(సృష్టికి పూర్వమునందు ఉన్నది నేను మాత్రమే. అప్పుడు ఈ స్థూల సూక్ష్మములగు కార్యకారణములు గానీ, పరమ కారణమగు ప్రకృతిగానీ లేవు. సృష్టి తరువాతనైనను ఈ కంటికి కనబడే విశ్వము నేనే.

ప్రళయమునందు మిగిలి ఉండేది కూడా నేనే) దీనిని బట్టి నిర్గుణుడు, సగుణుడు, జగత్తు, జీవుడు అన్నీ ఆ భగవంతుడే అని తెలుపబడింది. అద్వయతత్త్వం యథార్థం. ఆ ఒకే ఒక అద్వితీయ పరమార్థ తత్త్వమే జ్ఞానులైన వారు బ్రహ్మ అని, యోగిజనులు పరమాత్మ అని భక్తులు భగవంతుడు అని వివిధ రకములుగా అంటున్నారు. చూడండి

**'వదంతి తత్త్వ విదస్తత్త్వం యద్ జ్ఞాన మద్వయమ్**
**బ్రహ్మేతి పరమాత్మేతి భగవానితి శబ్ద్యతే'** *(భాగ. 1-2-11)*

జ్ఞాతృ - జ్ఞాన భేదములేని జ్ఞానమే తత్త్వమని తత్త్వవేత్తలు చెప్పుచున్నారు. ఆ తత్త్వమునకే బ్రహ్మ, పరమాత్మ, భగవానుడు అని వ్యవహారము ఉన్నది. అదే సత్త్వగుణ రూపియైన ఉపాధి నుంచి అవిచ్ఛిన్నము గాకుండా అవ్యక్త, నిరాకార రూపంలో ఉన్నప్పుడు నిర్గుణుడు అని చెప్పబడతాడు. అలాగే ఉపాధి నుంచి అవిచ్ఛిన్నుడు అయినప్పుడు సగుణ రూపుడుగా చెప్పబడతాడు. పరమార్థభూతమైన జ్ఞానము సత్యము, విశుద్ధము, ఏకము, అంతర్బహిర్భేద రహితత, పరిపూర్ణత్వము, అంతర్ముఖత్వము, నిర్వికారంగా ఉంటుంది. అతడే భగవంతుడు లేక వాసుదేవుడు అనే శబ్దాల ద్వారా వ్యక్తీకరింపబడతాడు. సత్త్వగుణము యొక్క ఉపాధి వలన అవిచ్ఛిన్నత చెందిన తరువాత అదే నిర్గుణ బ్రహ్మ అని ముఖ్యంగా విష్ణు, రుద్ర, బ్రహ్మ, అని అదే విధంగా పురుషుడు నాలుగు రూపాలైన సగుణ రూపాలను ధరిస్తాడు. శుద్ధసత్త్వంచేత అవిచ్ఛిన్నమైన చైతన్యమునే విష్ణువు అంటారు. రజోమిశ్రితమైన సత్త్వావచ్ఛిన్న చైతన్యమునే బ్రహ్మ అనీ, తమోమిశ్రిత సత్త్వావచ్ఛిన్న చైతన్యమును రుద్రుడని అట్లే రజస్తమో సమానంగా ఉన్న సత్త్వావచ్ఛిన్న చైతన్యాన్ని పురుషుడని అంటారు. జగత్తు యొక్క సృష్టిస్థితి సంహార క్రియా కలాపాలలో విష్ణు, బ్రహ్మ రుద్రులు కేవలం నిమిత్త కారణులు అవుతారు. పురుషుడు ఉపాదాన కారకుడు అవుతాడు. ఈ నాలుగు కూడా బ్రహ్మ యొక్క సగుణ రూపాలు అవుతాయి. అందుచేత భాగవతం చెప్పిన ప్రకారం బ్రహ్మ అభిన్న - నిమిత్తోపాదాన కారణం అవుతాడు.

పరబ్రహ్మమే జగత్తు యొక్క స్థిత్వాది వ్యాపారాల నిర్వహణకోసం భిన్న భిన్న అవతారాలను ధరిస్తాడు. మొదటగా ఆయన ధరించిన అవతారం పురుషుడే. ప్రకృతి లేక ప్రాకృతిజన్య కార్యముల యొక్క వీక్షణ, నియంత్రణ, ప్రవర్తన మొదలైనవి పరమేశ్వరుని యొక్క ఏయే అంశాలుగా ఉన్నాయో, అవి మాయా సంబంధులుగా ఉండకుండా కూడా మాయతోటే ఉంటాయి. ఎల్లప్పుడు చిత్‌శక్తులతో సమన్వితంగా ఉంటాయి. ఆ శక్తినే పురుషుడు అంటారు. ఈ పురుషుని వలననే భిన్న భిన్న అవతారాలు ఉద్భవిస్తాయి. బ్రహ్మ, విష్ణు, రుద్రులు పరబ్రహ్మ యొక్క గుణావతారాలు. ఇదే విధంగా కల్పావతారము, యుగావ తారములు, మన్వంతరావతారముల వంటి వర్ణనలు భాగవతంలో విస్తారంగా వర్ణించబడ్డాయి.

భగవంతుడు రూపంలేని వాడయ్యు రూపాన్ని పొందుతాడు. భక్తుల అభిరుచులను అనుసరించి భిన్న భిన్న రూపాలను ధరిస్తాడు. భగవంతునికిగల శక్తి యొక్క పేరే మాయ. వాస్తవిక వస్తువు లేక పోయినప్పటికి ఆత్మయందు దేని ద్వారా అనిర్వచనీయ వస్తు ప్రతీతి కలిగినప్పుడు (ఉదాహరణకు ఆకాశంలో ఒక చంద్రుడే దృష్టిదోషంచేత ఇద్దరు చంద్రులుగా కనిపించడం) అలాగే దేని ద్వారా ప్రత్యక్షంగా కనిపిస్తూ కూడా వస్తువు కనిపించదో (రాహువు యథార్థంగా ఉండి కూడా నక్షత్రమండలంలో కనిపించనట్లుగా) అది మాయ. భగవంతుడు ఊహించలేనంత శక్తివంతుడు. ఆయన ఒక సమయంలో ఒకడుగా ఉన్నా అనేకుడు అవుతాడు. శ్రీకృష్ణుడు ద్వారకాపురిలో ఒకే సమయంలో అందరు రాణుల యొక్క అంతఃపురాలలో ప్రత్యక్షంగా ఉండి, భిన్న భిన్నమైన పనులలో నిమగ్నమై ఉన్నట్లుగా నారదునికి కన్పించాడు.

**సాధన మార్గం :** భగవంతుని చేరుకొనటానికి ఇది తేలికైన ఉపాయంగా లేక మార్గంగా తెలపటం భాగవతం యొక్క ప్రత్యేకత. భాగవతం యొక్క రచనా ప్రయోజకత్వం కూడా భగవత్తత్త్వాన్ని నిరూపించడమే. వేదార్థోపబృంహణం కోసమే రచింపబడిన అతి విపులమైన గ్రంథం మహాభారతం రచనతో తృప్తి కలగనివాడై వేద వ్యాసుడు భక్తి ప్రధానమైన భాగవతాన్ని రచించిన తరువాతగానీ తృప్తి పొందలేదు. అందుచేతనే భగవంతుని లభ్యం చేసుకోటానికి ఒకే ఒక ఉపయోగం భక్తి అని తెలుపుతుంది భాగవతం.

భాగవతాన్ని అనుసరించి ముక్తి సాధించటానికి భక్తి ఒకటే ప్రధాన సాధనం అంటారు. జ్ఞానము, కర్మ కూడా భక్తి హృదయం ఉండటం వలన సార్థకాలు అవుతాయి. కానీ అవి మాత్రమే చాలవని భాగవతం తెలుపుతున్నది. కర్మ వైరాగ్యం ఉత్పన్నంచేయటంలో ఉపయోగిస్తుంది. వైరాగ్యం జీవునిలో కలుగునంత వరకు వర్ణాశ్రమ విహిత ఆచారాలు అనుసరించటం చాలా అవసరం. కర్మ ఫలాలను కూడా భగవంతునికి అర్పించటం ఒకటే అందుకు సాధనం. భక్తి, జ్ఞానం కంటే ఉత్తమోత్తమమైనదని తెలుపుతుంది.

అందువలన ముక్తి విషయానికి సంబంధించి భక్తి యొక్క ఉపాధేయత సర్వశ్రేష్ఠమైనది. భక్తి రెండు విధాలుగా భావించబడుతున్నది. 1. సాధనరూప భక్తి 2. సాధ్యరూప భక్తి. సాధన రూప భక్తి తిరిగి తొమ్మిది విధాలు. 1.శ్రవణము 2. కీర్తనము 3. స్మరణము 4.పాదసేవనము 5. అర్చనము 6. వందనము 7. దాస్యము 8. సఖ్యము 9. ఆత్మనివేదనము. భాగవతంలో సత్యంగతి యొక్క ప్రభావం చాలా చక్కగా వివరించబడింది. సాధ్యరూపము వేద ఫలరూపమైన భక్తి ప్రేమమయంగా ఉంటుంది. దీనిముందు అనన్య భగవత్పదాశ్రితుడైన భక్తుడు బ్రహ్మ పదవి, ఇంద్రపదవి, చక్రవర్తి పదవి, లోకాధిపత్య పదవి, అలాగే యోగాన్ని పాటించి వివిధాలైన విలక్షణ సిద్ధులను సంపాదించటం. చివరకు మోక్షం గూడా అన్నీ తేలికైపోతాయి. భగవానునితో, ఆయన పరోక్షంలో శాశ్వతంగా గోలోకంలో లలిత విహారం కోరు కొనటం భగవచ్చంచరీక భక్తుడు శుష్కము నీరసము అయిన ముక్తిని కొద్దిపాటి కష్టంతో లభించేదిగా భావించి తిరస్కరిస్తాడు.

ఈ విధంగా భక్తిశాస్త్రం యొక్క సమస్త భాగవతుల యొక్క భక్తి హృదయాన్ని ఆప్యాయితులనుగా చేసి, రసప్లావితం చేస్తుంది భాగవతం. అందువలన ఈ భక్తిని వివరించేటప్పుడు భాగవత శ్లోకాలలో ఒక అలౌకికమైన మాధుర్యం నిండి ఉంటుంది. కేవలం భావాలే కాదు భాషా దృషితో చూచినా శ్రీమద్భాగవతం యొక్క కథనం అలౌకిక ఆనందాన్ని సమకూరుస్తుంది. అందుకే భాగవతంలో

**శ్రీమద్భాగవతం పురాణ మమలం యద్ వైష్ణవానాం ప్రియం**
**యస్మిన్ పారమహంస్య మేకమమలం జ్ఞానం పరంగీయతే**
**తత్రజ్ఞాన విరాగ భక్తి సహితం నైష్కర్మ్యమావిష్కృతం**
**తత్ఛృణ్వన్ విపఠన్ విచారణ పరో భక్త్యావిముచ్యేన్నరః**

అనటం సంపూర్తియైన యథార్థం.

## భాగవతం అంటే ఏమిటి ?

భారతీయ వాఙ్మయంలో ప్రాచీనతలోను, ధర్మోపదేశంలోను వేదాల తరువాతి స్థానాన్ని ఆక్రమించేవి పురాణాలే. వేదాలు ప్రభుసమ్మితంగా ఆదేశిస్తే, పురాణాలు మిత్రసమ్మితంగా హితం ఉపదేశిస్తాయని, కావ్యాలు కాంతాసమ్మితంగా బోధ చేస్తాయని మన సాహిత్యకారుల అభిప్రాయం. బోధించేలేక ఉపదేశించే విధానం విషయాలను బట్టి పురాణాలు వేల సంవత్సరాల నాడు కూర్చబడినవైనా, ఎప్పటికప్పుడు నిత్య నూతనంగా అనిపిస్తాయి, కనిపిస్తాయి. భారత సంస్కృతిలోని సర్వ విషయాలను తమలో కూర్చుకున్నట్టి

పురాణాలు ఒక రకంగా విజ్ఞాన సర్వస్వాల వంటివి. హైందవ సంస్కృతికి సంబంధించిన సమస్త విషయాలు వాటిలో సమకూర్చబడి ఉన్నాయి. అందుకే అవి మన ప్రాచీన విజ్ఞాన సర్వస్వాలుగా భావించ వచ్చు. మొత్తం పురాణాలు 18గా విభజించబడ్డాయి. ఇవి మహాపురాణాలు. ఇవిగాక ఉప పురాణాలు ఇంకొక 18 ఉన్నాయి. అవీగాక ఉపోపపురాణాలు కూడా ఉన్నాయి. అవి కూడా 18 మాత్రమే.

మహాపురాణాలు 18లో శ్రీమద్‌భాగవతం లేక విష్ణు భాగవతం అయిదవది. భాగవతం అంటే భగవంతుని యొక్క లేక భగవద్భక్తులను గురించి వివరించే గ్రంథమని అర్థం. భగవత్ శబ్దంతో సంబంధించిన పేరు ఉన్న మరొక విశిష్ఠ గ్రంథం భగవద్గీత. భగవంతుడు చెప్పింది భగవద్గీత. ఆ భగవంతుని గూర్చి తెలిపేది భాగవతం. ఈ రెండు గ్రంథాలకుగల అవినాభావ సంబంధం ఇది.

భాగవత రచనా సంకల్పం కలగటానికి కారణాన్ని గురించిన ఒక ఇతివృత్తం ఉన్నది. ఆ ఇతివృత్తం భాగవతంలో హృద్యంగా చెప్పబడింది. వేదవ్యాసుడు, వేద విభాగం చేసి, ఇతిహాస పురాణాలను రచించి, వేదార్థభావం అంతటిని భారత ముఖంగా తెలియజేశాడు. అయినా, తన మనస్సులో సంతోషం కలుగలేదు. ఈశ్వరుడు సంతోషపడినట్లుగా తనకు అనిపించలేదు. "ఏదో లోపం జరిగిపోయింది" అని భావిస్తున్న సమయంలో చింతాక్రాంతుడుగా ఉన్న వ్యాసుని వద్దకు నారదుడు వచ్చి, యథాప్రకారం అతిథి సత్కారాలు గ్రహించి పామరునివలె చింతాక్రాంతుడవుగా ఉన్నావు. కారణమేమని వ్యాసుడిని ప్రశ్నించగా వ్యాసుడు నాకు ఏదో లోటుగా అనిపిస్తున్నది కారణం తెలియజేయమని నారదుని అడిగాడు. అప్పుడు నారదుడు వ్యాసమునీంద్రా నీవు ఇంతవరకు ఎన్నో గ్రంథాలు రచించావు. అయినా ఇప్పటి వరకు భగవంతుడు శ్రీమహావిష్ణువు యొక్క గుణగణాలను, మహిమలను, అవతార విశేషాలను వెల్లడించే కథలతో కూడిన సమగ్ర గ్రంథం నీచేత కూర్చబడలేదు. కాబట్టి అటువంటి ఉత్కృష్ట గ్రంథాన్ని రచిస్తే నీకు పరిపూర్ణమైన మనశ్శాంతి కలుగుతుంది అని నారదుడు వ్యాసుల వారిని ఆదేశించాడు. నారదులవారి ఆదేశాన్ని పాటించి వేదవ్యాస మహాముని రచించిన మహోదాత్త గ్రంథమే శ్రీమద్భాగవత మహాపురాణం.

మంత్రాలు అన్నింటిలో ఉత్తమోత్తమ మంత్రం 'గాయత్రి'. అటువంటి గాయత్రీ మంత్రాన్ని ఆధారం చేసికొని భాగవత రచన విస్తరింపచేసినట్లుగా మహాభాగవతం అవతారికలో చెప్పబడింది. చాలా కాలం నుంచే మహాభాగవతానికి భక్తిశాస్త్రమని, సాత్వత సంహిత అని, మోక్షగ్రంథమని, హయగ్రీవ బ్రహ్మవిద్య అని అనేక నామాంతరాలు వాడుకలో ఉన్నాయి. అవి అన్నీ భారతీయులకు భాగవతంపైగల భక్తి భావాన్ని, భాగవతం యొక్క ప్రశస్తిని చాటే విషయాలు.

పద్మపురాణం ఆదిఖండంలో మొత్తం పురాణ పురుషుని స్వరూపం వర్ణించబడింది. అందులో శ్రీమద్భాగవతం ఆ పురాణ పురుషునికి భాగవతము 'తొడల్' అని చెప్పబడింది. మరొక సందర్భంలో పద్మ పురాణంలో శ్రీమద్భాగవతము సాక్షాత్తు భగవంతుని స్వరూపంగా నిరూపించబడింది. తదనుగుణంగా భాగవతంలోని మొదటి రెండు స్కంధాలు భగవంతుని పాదాలు, మూడు నాలుగు స్కంధాలు ఊరువులు ఐదవ స్కంధం నాభిప్రదేశం, ఆరవ స్కంధం హృదయం, ఏడు ఎనిమిది స్కంధాలు బాహువులు, తొమ్మిదవ స్కంధం కంఠం, పదవ స్కంధము ముఖం, పదకొండవ స్కంధం లలాటం, పంద్రెండవ స్కంధం శిఖరం. ఈ విధంగా భగవంతుని స్వరూపం మొత్తం భాగవతం ద్వారా ఆవిష్కరింపబడింది పురాణసాహిత్యంలోనే ప్రత్యేకతగల భాగవతం పోతనవంటి భక్తకవిని పూర్తిగా లోగొనటంలో ఆశ్చర్యం లేదు.

హిందీ భాషలోని అవధి మాండలికంలో 17వ శతాబ్దంలో వ్రాయబడిన మహాగ్రంథం 'రామచరిత మానస్' అనే రామాయణం. తెలుగువారికి బమ్మెరపోతన రచించిన భాగవతం ఎంత వైశిష్ట్యాన్ని సంపాదించుకున్నదో హిందీ భాషీయులకు 'రామచరిత మానస్' అంత ప్రత్యేకతగల గ్రంథం. అయితే

రామచరిత మానస్‌ను వ్యాసుల మహాభాగవతమే పూర్తిగా ప్రభావితం చేసినదని చెప్పటం సత్యం. భాగవతము యొక్క దార్శనిక దృష్టికోణాన్ని పరిశీలించి, తనదిగా చేసుకొని తన రామాయణాన్ని సర్వజన, సర్వలోక ఉపాధేయంగా సంపూర్తి చేశాడు గోస్వామి తులసీదాసు. రామచరితమానస్ యొక్క దార్శనికత గురించి మనస్తత్త్వ శాస్త్రజ్ఞులు, పండితుల మధ్య ఏకాభిప్రాయం లేదు. దార్శనికతను అనుసరించి కొందరు రామచరిత మానస్ అద్వైతమత ప్రతిపాదితం అని, కొందరు విశిష్టాద్వైత మత ప్రతిపాదితం అని భావిస్తున్నారు. నిజానికి ఈ విషయంలో రామచరిత మానస్ ఎక్కువగా భాగవతం నుంచే స్ఫూర్తిని ప్రేరణను పొందిందని చెప్పవచ్చు. సిద్ధాంత పక్షంగా భాగవతంలో ప్రతిపాదించిన విషయం అద్వైతం అయితే సాధనపక్షంగా భక్తి అని భావించటం సమంజసం. రామచరిత మానస్‌లో కూడా ఇదే లక్ష్యంగా కనిపిస్తుంది. అద్వైతంలో భక్తి యోగాన్ని సమన్వయించిన విధానం శ్రీమద్భాగవతం యొక్క స్వరూపం అని నిర్ణయించటం సరిఅయిన పద్ధతి. అయితే భాగవతం పురాణమా లేక ఉప పురాణమా దాని గ్రంథకర్త వేదవ్యాసుడా లేక బోపదేవుడా అనే సందేహాలు పండితులలో ప్రబలంగా ఉన్నాయి. వాటిని గురించి కొంత ఇక్కడ పరిశీలిద్దాం.

## శ్రీమద్భాగవతం మహాపురాణమా ?

అష్టాదశ పురాణాలలో పురాణాలను గురించి విషయాలను తెల్పేటప్పుడుగానీ, పురాణ అనుక్రమణికలను వివరించేటప్పుడుగాని అన్ని స్థలాలలోను భాగవతం అని నిర్దుష్టంగా పేర్కొనటం జరిగింది. అయితే ప్రస్తుతం 'భాగవతం' అనే పేరుతో రెండు పురాణాలు లభ్యం అవుతున్నాయి. 1. విష్ణుమహిమను ప్రతిపాదించే శ్రీమద్భాగవతం లేక విష్ణు భాగవతం దేవియొక్క మాహాత్మ్యాన్ని తెలిపే దేవీభాగవతం. అయితే ఈ రెండు భాగవతాల్లో ఏది మహాపురాణం, ఏది ఉపపురాణం అనే మీమాంస ఏర్పడటం సహజం.

పద్మ పురాణంలో సాత్త్విక పురాణాల్లో భాగంగా విష్ణు, నారద, గరుడ, పద్మ, వరాహ పురాణాలతో పాటు భాగవతం కూడా స్పష్టంగా పేర్కొనబడింది. గరుడ పురాణంలో సాత్త్విక పురాణాలలో మూడు వర్గాలుగా ఉత్తమ, మధ్యమ, అధమ, సాత్త్విక పురాణాలుగా పేర్కొంటూ అవి ఏవేవో పేర్కొనబడ్డాయి. మత్స్య, కూర్మ పురాణాలు సాత్త్విక అధమాలు అని, వాయుపురాణం సాత్త్విక మధ్యమమని, గరుడ, విష్ణు, భాగవతాలు సాత్త్వికోత్తమ పురాణాలు అని చెప్పబడ్డాయి. అయితే పురాణ సాత్త్వికత అనేది ఏ ప్రమాణాల ప్రకారం చేయబడింది అనేది ప్రశ్న. కూర్మ, గరుడ పురాణాలలో ఏయే పురాణాలలో విష్ణువు యొక్క మాహాత్మ్యం అధికంగా ప్రతిపాదించబడిందో విష్ణుస్వరూపము, చరిత్ర విశేషంగా వర్ణించ బడిందో అవి సాత్త్విక పురాణాలు అని చెప్పబడ్డాయి. గరుడ పురాణాన్ని అనుసరించి భాగవతం సర్వోత్తమ పురాణం ఎందుకంటే దానిలో విష్ణుమాహాత్మ్యం అధికంగా ప్రతిపాదించబడింది. కాబట్టి ఆయా పురాణాలను అనుసరించి భాగవతం అని పేర్కొనబడింది శ్రీమద్ భాగవతమే అని నిర్ణయించవచ్చు.

ఈ రకమైన లక్షణాన్ని అనుసరించి దేవీభాగవతం సాత్త్విక పురాణ లక్షణానికి తగినదిగా రానేలేదు. అందుకు కారణం దానిలో విష్ణుమాహాత్మ్యం చెప్పబడలేదు. అందులో ఉన్నది దేవీమాహాత్మ్యమే. అందుచే అన్ని స్కంధాలలోను విష్ణుమాహాత్మ్యమే విశేషంగా అనేక అవతార చిత్రణ సందర్భాలలోను ఉన్నందువలన శ్రీమద్‌భాగవతమే మహాపురాణం అవుతుంది.

భాగవత లక్షణాన్ని అనుసరించి చూచినా పురాణాలలో ప్రతిస్థానంలోను భాగవత లక్షణ వైశిష్ఠ నిర్దేశ్యము కనిపిస్తుంది. మత్స్యపురాణము, వామన పురాణాలలో నిర్దేశింపడిన లక్షణాలను చూస్తే భాగవతంలో 1. గాయత్రీ మంత్ర సమారంభము 2. వృత్త రాక్షస్వ ప్రసంగము 3. హయగ్రీవ వివరణ ఉండాలి.

ఇందులో మొదటిదైన గాయత్రీ మంత్ర ఆరంభం ఉంటుందనే విషయాన్ని పరిశీలిస్తే, దేవీభాగవతం లోని మొదటి శ్లోకంలోనే **'సర్వచైతన్య రూపాంతామాద్యం విద్యాంచ ధీమహి' 'బుద్ధిం యానః ప్రచోదయాత్'** అనే ప్రథమ శ్లోకంలో గాయత్రీమంత్రం ధీమహి, ప్రచోదయాత్ అనే రెండు పదాలలో గాయత్రీమంత్ర పదాలు సాక్షాత్కరిస్తున్నాయి. ఇది మూడు పాదాల శ్లోకం. అందుచే ఇది వేదంలోని త్రిపద గాయత్రిగా భావించబడుతుంది. అయితే జాగ్రత్తగా పరిశీలిస్తే ఎవరో అనంతర కాలానికి చెందిన లేఖకుడు వైదిక గాయత్రితో సమానంగా ఉండాలనే దృష్టితో దీనిని ప్రక్షిప్తం చేసినట్లు అనిపిస్తున్నది. **'గాయత్ర్యాసమారంభం'** అనే పదం యొక్క అర్థం గాయత్రీఛందం వలన నిష్పన్నం కాదు ఎందుకంటే ఇందులో గాయత్రిలో ప్రతిపాద్య విషయం లేనేలేదు. 'బుద్ధియానః ప్రచోదయాత్' అనే పదాలతో బుద్ధిలో ప్రేరణ యొక్క చైతన్యం తెలుస్తున్నాకానీ సవితుః' 'వరేణ్యం' 'భర్గో' మొదలైన పదాలకు సంబంధించిన సమానార్థక పదాల స్పర్శ కూడా లేదు. అలాగే ఆ పదాల ద్వారా ప్రతిపాదించబడిన అర్థమూ లేదు. అందువలన దేవీ భాగవతంలో గాయత్రీ మంత్ర సమారంభం ఉన్నదని చెప్పటం కుదరదు.

శ్రీమద్భాగవతంలో మొదటి శ్లోకంలో ప్రథమస్కంధం ప్రథమ అధ్యాయం ప్రథమశ్లోకం (1-1-1)లో చెప్పబడిన విషయం గంభీరత, వైశిష్ట్యము చాలా లోతైనది. ఆ శ్లోకం ఇది.

**జన్మాద్యస్య యతోఽ న్వయాది తరతశ్చార్థేష్వజ్ఞః స్వరాట్**
**తేనే బ్రహ్మహృదాయ ఆదికవయే ముహ్యన్తి యత్ సూరయః**
**తేజోవారి మృదాం యధావినిమయోయత్రత్రి సర్గోఽ మృషా**
**ధమ్నాస్వేన సదానితస్తకుహరం సత్యంపరం ధీమహి**

ఈ శ్లోకంలో గాయత్రి యందలి అనేక పదాలు అర్థాలు ఉన్నాయి. గాయత్రి యొక్క 'సవితుః' శబ్దము యొక్క అర్థము 'జన్మాద్యస్య యతః' అనే అంశంతో వివరించబడింది. దేవస్య = స్వరాట్ వరేణ్యం భర్గః = ధామ్నాస్వేనసదా నిరస్తకుహరమ్', 'తేనే బ్రహ్మహృదాయ ఆది కవయే అనేది గాయత్రి యందలి 'స్వరాట్' అనే దానికి సరిపోయే అర్థం కలది. ధీమహి = ధీమహి, 'సత్యం పరంధీమహి' అనే పద ప్రయోగం. ఈ మొదటి శ్లోకమునకు సమానంగా భాగవతంలోని చివరి శ్లోకం యొక్క చివర కూడా ఉన్నది. ఈ విధంగా ఈ శ్లోకంలో గాయత్రి అర్థతః అలాగే శబ్దతః ఉభయ విధాలుగాను ప్రతిపాదించబడింది. ఫలతః యత్రాధికృత్యగాయత్రీమ్, గాయత్ర్యాచ సమారంభః; అని, గాయత్ర్యా భాష్యరూపఽ సౌ' మొదలైన పదాల లక్ష్యం శ్రీమద్భాగవతంలోనే ఉన్నది. కానీ దేవీభాగవతంలో దొరకదు. వృత్రవధ ప్రసంగం రెండు భాగవతాలలోను ఉన్నది. కానీ శ్రీమద్భాగవతంలో విస్తారంగా వర్ణింప బడింది. ఇదే కాకుండా అనేక నిబంధనల గ్రంథాలలోను తెలుపబడిన విషయాలను అనుసరించి శ్రీమద్భా గవతమే అష్టాదశ పురాణాంతర్గత మహాపురాణమని నిర్దిష్టంగా నిశ్చయింపవచ్చు. ఆ విషయాల చర్చ ఎక్కువగా చేయటానికి ఇక్కడ అవకాశం లేదు.

కొందరు విమర్శకులు భాగవతం బోపదేవుడు అనే 13వ శతాబ్దానికి చెందిన పండితుడు వ్రాశాడని అంటారు. బోపదేవుడు భాగవత విశేష ధర్మాలను అతి సూక్ష్మంగా తెలిసిన పండితుడు. ఆయన రచించిన 'హరిలీలామృతం' అనే గ్రంథం ద్వారా భాగవతాన్ని రచించాడని అంటున్నారు. బోపదేవుని గ్రంథం పేరు హరిలీలామృతము లేక భాగవతానుక్రమణిక. దీనిలో భాగవత సూచిక విస్తారంగా ఇవ్వబడింది. అలాగే వానికిగల పరస్పర సంబంధం మార్మికతా దృష్టితో సమకూర్చబడింది. ఇందులో భాగాలుగా 'ముక్తాఫలము' అనే భాగవత శ్లోకాలకు రసానుయాయి అనే సంగ్రహ వివరణ. అలాగే పరమహంసప్రియ అనే భాగవతానికి టీక వంటి గ్రంథాలు బోపదేవునివి ఉన్నాయి. కానీ ఈ గ్రంథాలు ఏవీ ఇప్పటివరకు

ముద్రితమే కాలేదు. ఇవి అముద్రితాలుగా ఉండడంతో అసలు వీటి స్వరూప స్వభావాలు ఎక్కువ మందికి తెలియనందుచేత వాటిని గురించి ఏమీ చెప్పటానికి అవకాశం లేదు. వైష్ణవమత ఉద్ధారకుడు శ్రీరామానుజులు (జన్మకాలం క్రీ.శ. 1017) అదే విధంగా మధ్వాచార్యులు (జన్మకాలం క్రీ.శ. 1257) ఇద్దరు తమతమ మతానుసారం 'వేదాంత తత్త్వసారం' (రామానుజ) భాగవతతాత్పర్యనిర్ణయం (మధ్వాచార్యులు) భాగవతానికి వ్యాఖ్యానాలు రచించారు. వీరు ఇద్దరు బోపదేవుని కంటే సుమారు మూడు వందల సంవత్సరాల పూర్వులు. అలాంటప్పుడు ఆయన భాగవతాన్ని రచించాడనే విషయం పూర్తిగా నిరాధారం. కాబట్టి భాగవత రచన వేదవ్యాస మహర్షే చేశాడనేది నిష్కర్షగా చెప్పవలసిన విషయం. ఇంతేగాక క్రీ.శ. 7వ శతాబ్దికి చెందిన ఆచార్య శంకరుల పరమ గురువులు గౌడపాదాచార్యులవారు తన పంచీకరణ వ్యాఖ్యానంలో భాగవతంనుంచి ఉద్ధరించిన శ్లోకం, భాగవతం గౌడపాదాచార్యుల కంటే ముందే ఉన్న మహా గ్రంథమని తెలుపుతున్నది.

## భాగవతంలో పురాణ పంచ లక్షణాలు

పురాణానికి అయిదు లక్షణాలు ఉంటాయని ప్రాచీన కాలం నుంచి వస్తున్న నుడి :

**సర్గశ్చ ప్రతిసర్గశ్చ వంశోమన్వంత రాణిచ**
**వంశానుచరితం చేతి పురాణం పంచలక్షణమ్**

1.సర్గ 2.ప్రతిసర్గ 3.వంశము 4.మన్వంతరము 5.వంశానుచరితం అనేవి ఆ అయిదు లక్షణాలు.

**1. సర్గ :** ఈ జగత్తు దాని యొక్క నానాపదార్థాల ఉత్పత్తి లేక సృష్టి అని సర్గ అని పిలువబడుతుంది. మూల ప్రకృతియందు లీనమై గుణములు క్షుబ్దం చెందినప్పుడు, మహత్తత్వం అవుతుంది. మహత్తత్వం నుంచి మూడు విధాలైన, తామస, రాజస, సాత్త్విక అహంకారాలు ఏర్పడతాయి. ఈ మూడు విధాలైన అహంకారాల నుండి పంచతన్మాత్రలు (భూతములు) ఇంద్రియములు, పంచభూతాల ఉత్పత్తి జరుగుతుంది. ఈ క్రమంలో ఏర్పడే సృష్టే సర్గ అనబడుతుంది.

**2. ప్రతిసర్గ :** సర్గానికి వ్యతిరేకమైంది. ప్రతిసర్గ లేక ప్రళయం. విష్ణుపురాణంలో ఈ 'ప్రతిసర్గ' అనే పదానికి బదులుగా ప్రతిసంచరము అని వాడబడింది. శ్రీమద్భాగవతంలో ఈ ప్రతిసర్గయే 'సంస్థ' అని ఉపయోగింపబడింది. ఈ బ్రహ్మాండం స్వభావంచేతనే ప్రళయ కారణము కలది. ఈ ప్రళయము నాలుగు విధాలుగా జరుగుతుంది. నైమిత్తిక, ప్రాకృతిక, నిత్య, ఆత్యంతిక ప్రళయాలు అనేవి అవి. ఇవే సంస్థ అనే శబ్దంచేత వ్యక్తీకరింపబడుతున్నాయి.

**3. వంశం :** బ్రహ్మచేత ఎన్ని రాజవంశాలు సృష్టింపబడ్డాయో, ఆ వంశాల యొక్క భూత భవిష్య వర్తమాన కాలాలలో సృజన జరుపబడే సంతాన పరంపరను 'వంశము' అని అంటారు. భాగవతంలో ఇవ్వబడిన వంశాలను పరిశీలించి చూస్తే కేవలం రాజవంశాలకే పరిమితం చేయబడింది. కానీ 'వంశము' అనేది కేవలం రాజవంశములకే కాక, ఋషి వంశాలను కూడా స్వీకరించడం ఇతర పురాణాలలో ఉన్నది.

**4. మన్వంతరం :** పురాణాలను అనుసరించి విభిన్నకాలమానములను తెలియజేయటానికి ఈ పదాన్ని ఉపయోగిస్తారు. పౌరాణిక కాలగణనము వివిధ పురాణాలలో విపులంగా ఇవ్వబడింది. మొత్తం మన్వంతరాలు 14. ప్రతి మన్వంతరంలోను ఒకరు మనువుగా ఉంటారు. ఆయనకు సహచరులుగా అయిదు పదార్థాలు వేరుగా ఉంటాయి. వారు మను, దేవత, మనుపుత్ర, ఇంద్ర, సప్తర్షులు భగవంతుని అశ్వావతారం అనేవారు. భాగవతాన్ని అనుసరించి ఈ ఆరు విశిష్టతలతో కూడిన సమయాన్ని మన్వంతరం అని అంటారు.

**5. వంశానుచరితం :** భాగవతం 'వంశానుచరితం తేషాం వృత్తం వంశధరాశ్చయే' అని తెలుపుతున్నది. వంశం అనే అంశంతో చెప్పబడిన ఏయే వంశకర్తలు లేక మూల పురుషులైన రాజుల యొక్క చరిత్రలను వర్ణించటం జరుగుతుందో వాటిని వంశాను చరితలు అంటారు. ఇందులోనే మనుష్య వంశంలో జన్మించిన మహర్షులు, రాజుల చరిత్రలు, దేవతల ఇతివృత్తాలు కూడా కలిసే ఉంటాయని తెలుసుకోవాలి. మహర్షుల చరిత్రలలో రాజుల చరిత్రలు కూడా విశేష వివరణలతో పురాణాలలో చెప్పబడ్డాయి.

రాజనీతిశాస్త్రంలో పంచలక్షణం అనే దానికి ఒక కొత్త వ్యాఖ్యానం కనిపిస్తున్నది. కౌటిల్యుని అర్థ శాస్త్రానికి జయమంగళుడు వ్రాసిన వ్యాఖ్యలో 'ధర్మం' అనేది కూడా పురాణం యొక్క అవిభాజ్యమైన లక్షణంగా స్వీకరించబడింది. అయితే భాగవతం కూడా 'మన్వంతరాణిసద్ధర్మః' అని చెప్పి మన్వంతరంలో భాగంగా ధర్మ వివరణ సరి అయినది అని భావించింది.

ఇవి అన్నీ ఇలా ఉన్నా, భాగవతం రెండు ప్రదేశాలలోను (2-10-1 నుండి 7, 12-7-9) అలాగే బ్రహ్మవైవర్త పురాణంలోను పురాణ దశ లక్షణాలను నిర్దేశిస్తున్నది. ఈ దశ లక్షణాలు మహాపురాణ లక్షణాలని, ఇంతకుముందు చెప్పబడిన పంచలక్షణాలు ఉప పురాణాల లక్షణాలని నిర్దేశిస్తున్నది. అయితే ఇందులో నామతః భేదాలు ఉన్నాయి. ఈ రెండింటిలో శబ్ద భేదమే కాక అభిప్రాయ భేదం మాత్రం లేదు. ద్వాదశ స్కంధంలో భాగవతంలో చెప్పబడిన దశ లక్షణాలు ఇవి 1. సర్గ 2. విసర్గ 3. వృత్తి 4. రక్ష 5. అంతములు 6. వంశము 7. వంశాను చరితము 8. సంస్థ 9. హేతువు 10. అపాశ్రయము.

**1. సర్గ :** ఇంతకు ముందే వివరించబడింది.

**2. విసర్గము :** ఇది జీవసృష్టి. పరమేశ్వరుని అనుగ్రహంతో బ్రహ్మ సృష్టి చేయటానికి భగవంతుని అనుజ్ఞ పొంది మహత్తత్త్వము మొదలైన పూర్వకర్మల ప్రకారం మంచి, చెడు వాసనల ప్రాధాన్యముచేత ఈ సకల చరాచర శరీరాత్మక ఉపాధిచేత విశిష్ట జీవుల సృష్టి జరుపబడుతుందో దానిని విసర్గము అంటారు. ఒక బీజం నుండి మరొక బీజం ఉద్భవించినట్లుగా, ఒక జీవం నుంచి మరొక జీవము సృష్టింపబడటాన్నే విసర్గం అంటారు. విసర్గం అంటే వివిధమైన సృష్టి అనే కానీ, వైపరీత్యమైన సృష్టి అంటే ప్రళయం కాదు.

**3. వృత్తి :** భాగవతాన్ని అనుసరించి జీవుల యొక్క జీవన నిర్వహణ కోసం చర అచర పదార్థముల సృష్టియే వృత్తి. మానవ జీవనం గడపటానికి ఏయే వస్తువులు మనుష్యులచేత ఉపయగింపబడతాయో అదే అతడి వృత్తి.

**4. రక్ష :** ఈ పదానికి భగవంతుని అవతారాలతో సంబంధం ఉన్నది. భగవంతుడు యుగయుగాల్లో పశుపక్షి మనుష్య, ఋషి దేవతలు మొదలైనవారి రూపంలో తాము అవతారం ఎత్తి అనేక లీలలు చూపిస్తుంటాడు. ఈ అవతారాల ద్వారా ఆయన వేదత్రయ, వేద ధర్మానికి విరుద్ధమైన వ్యక్తులను సంహరిస్తుంటాడు. ఈ కారణంచేతనే, భగవంతుని యొక్క ఈ అవతార లీలలు విశ్వరక్షణ కోసం జరుపబడతాయి. అందుకే దీని పేరు రక్ష.

**5. అంతరములు :** ఇది ఇంతకుముందు తెలిపిన మన్వంతరము అనే విభాగమే.

**6. వంశము :** ఇవి కూడా పురాణ పంచలక్షణాలలో వివరింపబడినట్టివే.

**7. వంశాను చరితము :** ఇవి కూడా పురాణ పంచ లక్షణాలలో వివరింపడినట్టివే.

**8. సంస్థా :** ఇంతకు ముందు తెలుపబడిన ప్రతిసర్గము లేక ప్రళయము.

**8. హేతువు :** హేతువు అనే శబ్దం జీవులకు సంబంధించినది. జీవులు అవిద్య ద్వారా తాము చేసే కర్మలకు కర్తలు లేక బద్ధులు అవుతున్నారు. ప్రపంచసృష్టిలో జీవుడు కారణంగా భావించటంలో జీవుని

అదృష్టాన్ని అనుసరించి విశ్వము యొక్క సృష్టి లేక ప్రళయం జరుగుతున్నాయి. జీవుని అదృష్టం సృష్టి ప్రళయాలకు కారణం అవుతున్నందున వానిని భాగవతం హేతువు అని పేర్కొన్నది.

**10. అపాశ్రయం :** బ్రహ్మ యొక్క కనిపించే అభిధానం సృష్టి. జీవునికి మూడు వృత్తులు లేక స్థితులు ఉంటాయి. అవి జాగ్రత్త, స్వప్న, సుషుప్తి అవస్థలు. ఈ స్థితులు మూడింటిలో అతని యందు చైతన్యం ఉంటుంది. వీటినే వరుసగా విశ్వ, తైజస, ప్రాజ్ఞ అవస్థలు లేక స్థితులు అంటారు. ఈ మాయామయమైన స్థితులు సాక్షి రూపంగా ఉండి ఏది అధిష్ఠానం అవుతుందో ఆ రూపాన్నే అపాశ్రయ తత్త్వం అంటారు. ఉపాసన కొరకు ఏదైతే అనుగ్రాహక రూపాన్ని గ్రహిస్తుందో దానిపేరే అపాశ్రయం లేక ఆశ్రయము. అదే భగవంతుడు లేక బ్రహ్మము.

## భాగవతంలో వైదిక, పౌరాణిక మంత్రాలు

శ్రీమద్భాగవతంలో వైదిక సూక్తములు, మంత్రాలు ఇతర పురాణాల కంటే చాలా ఎక్కువగా చెప్పబడ్డాయి. ఆ విధంగా భాగవతం వేదోపబృంహణంలో అత్యధికంగా తన కర్తవ్యం నిర్వర్తిస్తున్నదనటంలో సందేహం లేదు. భాగవత రచయిత వేదముల యొక్క సారసర్వస్వాన్ని ఎరిగినవాడు ప్రకాండ పండితుడు. అసలు ఆయన వేదవ్యాసుడుగదా! భాగవత ప్రశంస చేసే సందర్భంలో 12వ స్కంధంలో భాగవతం సర్వ వేదాంత సారమని (సర్వవేదాంత సారః శ్రీమద్భాగవత మిష్యతే) అని చెప్పబడింది. భాగవతంలో వైదిక సామాగ్రి అనేక విధాలుగా విస్తృతంగా సందర్భానుసారం ప్రదర్శింపబడింది. నిజం చెప్పాలంటే పూర్తి వైదిక సూక్తులే కొద్దిపాటి శబ్ద భేదంతో ఇందులో నిక్షిప్తం అయి ఉన్నాయి. అంతేకాక కొన్ని కొన్ని స్థలాలలో ఉపనిషద్ మంత్రాలు, సంహితల మంత్రాలు కూడా యథానుపూర్విగా సంకలనం చేయబడి ఉన్నాయి. వాటిలో కొన్నింటిని పరిశీలిద్దాం.

**1. పురుషసూక్తం :** (ఋ-10-90) పురుషం పురుష సూక్తేన ఉపతస్థే సమాహిత; (భాగవతం10-1-20).

**2. పురూరవసూక్తం :** (ఋ-10-85) యొక్క అనేక మంత్రాలు అక్షరశః అనువాదం నవమ స్కంధంలో ఐలోపాఖ్యానంలో లభ్యం అవుతున్నాయి. ఉదా :

**అహో జాయే తిష్ఠ తిష్ఠ ఘోరే న త్యక్తుమర్హసి**
**మాంత్వమద్యాప్య నిర్వృత్య వచాంసి కృణవావహై**

అనేది ఋగ్వేద మంత్రము యొక్క తేలికైన పరివర్తనము.

**3. సరమాసూక్తం :** సరమ, పణి ఆఖ్యానంలో, సరమ అనే దేవశుని ఇంద్రుని ఆవులను అపహరించిన పణులను భయపెట్టి, ఆవులను విడిపించటం కోసం దూతవలె పనిచేస్తుంది. ఇది వేదంలో అనేక స్థలాలలో ఉపలబ్ధం అవుతున్నది. ఋగ్వేదంలోని 1-62-3, 1-72-9లో ప్రధానకథ 10-109 సూక్తంలో కూడా ఉన్నది. ఇది అథర్వవేదంలో కూడా ఉన్నదే. ఋగ్వేదంలోని బృహద్దేవతా సూక్తంలో కూడా సరమను గురించిన 11 ఋక్కులు లభ్యం అవుతున్నాయి. ఇదే కథ భాగవతంలోని పంచమస్కంధం 24వ అధ్యాయంలో 30వ గద్యఅనుచ్ఛేదాలలో నిర్దిష్ట పరచబడి ఉన్నది. ఇందులో రాసతలంలో ఉండే దైత్య దానవుడు పణి అనే పేరుతో ఉండగా, ఇంద్రదూతి సరమ మంత్రాక్షరాలను ఉచ్చరించి అతడి హృదయంలో ఇంద్రుడంటే భయం పుట్టించినట్లుగా ఉన్నది.

**4. ఐతరేయ బ్రాహ్మణంలో** చెప్పబడిన హరిశ్చంద్రోపాఖ్యానంలోని కథ. ఇందులో నవమ స్కంధం సప్తమాధ్యాయంలో దాదాపు అదే భాష, అదే శైలిలో తెలియజేయబడింది.

**5. పురుషసూక్తంలోని** విభిన్న మంత్రాలు భాగవతంలో అవే శబ్దాలలో తెలుపబడ్డాయి. పురుషసూక్త మంత్రాలలోని భావమే వివిధ అధ్యాయాలలో అవే పదాలలో లభ్యం అవుతున్నాయి.

అ) బ్రాహ్మణోఽ స్యముఖమాసీత్ – అనే మంత్రభావం
బ్రాహ్మనసం క్షత్ర భుజో మహాత్మా (2-1-37)

ఆ) చంద్రమామనసోజాతః
– మనశ్చ ! సచన్ద్రమాః సర్వవికార కోశః (2-1-34)

ఇ) నాభ్యా ఆసీదన్తరిక్షమ్
– ఇన్ద్రాదయోబాహవ ఆహొరుస్రాః – ఆది శ్లోకం (2-1-29-33)

ఈ) ఉపనిషద్ సిద్ధాంతాల ప్రతిపాదన.

శ్రీ మద్భాగవతం ఉపనిషద్ సిద్ధాంతాలను అనేక స్థానాలలో తనవిగా చేసుకున్నది. భాగవతంలో వేద, సాంఖ్యయోగ, సాత్త్వత తంత్రములే కాక ముఖ్య ఉపనిషత్తులకు చెందిన శ్రీహరి యొక్క మాహాత్మ్య ప్రతిపాదిత గ్రంథాల నుంచి చేర్చుకొన్నది. శ్రీహరి యొక్క గుణగాన వర్ణనంలో వేద, సాంఖ్యయోగ, సాత్త్వతతంత్రాలతో పాటు భాగవతాన్ని కూడా సమాన స్థాయిలో చేర్చవలసిన గ్రంథం. భాగవతం వాని నుంచి విస్తృతంగా అనేక ప్రదేశాలలో తనయందు ఉద్ధరించుకున్నది. కొన్ని ప్రదేశాలలో (10-13-54) భాగవతం ఉపనిషద్‌లను అధ్యయనం చేసే మనుష్యులను గురించి పేర్కొంటున్నది. అలాగే (5-19-34)లో ఉత్తర కురువర్గ సందర్భంలో యజ్ఞవరాహావతార రూపధారుడు శ్రీ మహావిష్ణువు యొక్క వర్ణనలోని అనేక విషయాలలో, అనేక శ్లోకాలలో ఇందులో ఉపనిషద్ సంజ్ఞలు సంకేతితం చేయబడ్డాయి. ఇంతేగాక భాగవతం శైవతంత్ర సంబంధ రహస్య గ్రంథం కూడా ఉపనిషత్‌లు అని పేర్కొంటున్నది. భాగవతంలోని శివస్తుతిలో ఉపయోగించబడిన

**ముఖాని పంచోపనిషదస్తవేశ యైస్త్రింశశివాదష్టోత్తర మంత్ర వర్గః**
**యత్తత్ విశాఖ్యం పరమార్థ తత్త్వం దేవస్వయంజ్యోతిరవస్థితిస్తే** *(భాగ. 9-7-29)*

(సద్యోజాత మొదలైన అయిదు ఉపనిషత్తులే తత్పురుష, అఘోర, సద్యోజాత, వామదేవ, ఈశానములనే నీ అయిదు ముఖములు) అనే శ్లోకంలో అదే పదచ్ఛేదంలో 38 కళాత్మకమైన మంత్రాలు పేర్కొనబడ్డాయి. (ఎప్పుడు నీవు సర్వలోకాల నుంచి ఉపరతుడవై నీ స్వరూపంలో ఉండెదవో అప్పుడు అదేస్థితి యొక్క పేరు శివ అని అవుతుంది. వాస్తవానికి అదే స్వయం ప్రకాశమైన పరమతత్త్వము) అని బృహదారణ్యకము మొదలైన ప్రఖ్యాత ఉపనిషత్తులలో కూడా గల తత్త్వం భాగవతంలో ఎక్కడెక్కడ ఏయే విధంగా ప్రతిపాదింప బడిందో భాగవతంలో పరిశీలించవలసిన ముఖ్య విషయం. ఈ విధంగా భాగవతం పరమాత్మ తత్త్వం యొక్క సర్వ సారోద్ధారము.

భాగవతములోని గూఢార్థాలను విశదీకరించటం కోసం ప్రతివారు అంటే వివిధ వైష్ణవ సంప్రదాయ ప్రవర్తకులు తమ తమ మతాలకు అనుకూలంగా వ్యాఖ్యలు వ్రాశారు. ఆయా వ్యాఖ్యల పేర్లను పరిశీలిద్దాం. రామానుజ సంప్రదాయానుసారం సుదర్శన సూరి రచించిన 'శుకపక్షీయము', వీరరాఘవాచార్యుల 'భాగవత చంద్రచంద్రిక', మాధ్వమత పక్షంగా రచింపబడిన విజయధ్వజుని 'పదరత్నావళి', నింబార్కుని సంప్రదాయం ప్రకారం రచింపబడిన శుకదేవాచార్యుని 'సిద్ధాంత ప్రదీపము', వల్లభమత సంప్రదాయాన్ని అనుసరించి స్వయంగా వల్లభాచార్యుడే రచించిన 'సుబోధిని', గిరిధరాచార్యుని 'ఆధ్యాత్మిక టీక', చైతన్య సంప్రదాయానుసారము వ్రాయబడిన శ్రీసనాతనుని 'బృహద్వైష్ణవ తోషిణి' (ఇది కేవలం భాగవత దశమస్కంధం మీదనే రచింపబడిన వ్యాఖ్య), జీవగోస్వామి వారి 'క్రమసందర్భము', విశ్వనాథచక్రవర్తి వ్రాసిన 'సారార్థదర్శిని' అనేవి వీటిలో కొన్నిమాత్రమే. ఇక అన్నింటికంటే ఎక్కువ మందిచేత ఆకర్షింప

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/book/Srimadandhra+Mahabhagavatam](http://kinige.com/book/Srimadandhra+Mahabhagavatam)**

*** * ***